క్లుప్తంగా

నేడు ఆరు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

మామిడికుదురు: మగటపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఆరు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. మగటపల్లి, ఆదుర్రు, ఈదరాడ, కొమరాడ, లూటుకుర్రు, మాకనపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. పై గ్రామాల్లో విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు చేపడతున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి రూ.50 వేల సాయం



మృతుడి కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని ఊబలంకకి చెందిన నాతి శ్రీరాములు కుటుంబ సభ్యులను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. గోపాలపురంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు.

అనారోగ్య బాధితుడికి రూ.పది వేల సాయం

వెన్నుపూసకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్న మండలంలోని వెదిరేశ్వరం శివారు మూలగూడేనికి చెందిన కుడుపూడి బాల వెంకటరమణను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. అలాగే అతని వైద్యానికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని గోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అందజేశారు.

సమగ్ర రక్షిత తాగునీటి పథకం పనుల పరిశీలన



అంతర్వేది దేవస్థానంలో తాగునీటి ప్రాజెక్ట్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథంలో నిర్మితమవుతున్న భారీ తాగునీటి ప్రాజెక్ట్ పనులను ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. పనుల్లో భాగంగా చెరువు చుట్టూ నిర్మిస్తున్న రక్షణగోడ పనుల పురోగతిపై అక్కడ ఉన్న సిబ్బందితో ఎమ్మెల్యే చర్చించారు. పనులు పూర్తి పారదర్శకంగా ఉండాలని ఆయన సూచించారు. వెంట నాయకులు ముప్పర్తి త్రిమూర్తులు, ముత్యాల కాశీ, కొల్లాబత్తుల అశోక్ పాల్గొన్నారు.

వలంటీర్‌కు సాయం

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం-1 వలంటీర్ వి.రాజ్‌కుమార్‌కు, సహచర వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఎంపీటీసీ బైర నాగరాజు కలిపి రూ.15,500 సాయం శుక్రవారం పంపిణీ చేశారు. ఇటీవల వలంటీర్ కుడి చేయి షోల్డర్‌కు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ మేరకు అతనికి ట్రీట్‌మెంట్‌కై వారంతా కలిపి పై మొత్తాన్ని సమకూర్చారు. దీనిని ఎంపీటీసీ నాగరాజు అతడికి అందజేశారు. వలంటీర్‌ను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వారిని స్థానికులు అభినందించారు.

అగ్నిప్రమాద బాధితులకు వలంటీర్ల సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్ రామారావు

రాజోలు: శివకోటి ఈతకోట ప్రాంతంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి శివకోటి వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది రూ.31 వేల ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం శివకోటి సచివాలయం వద్ద సర్పంచ్ నక్కా రామారావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణ చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.

నాయుడు మృతికి సంతాపం

అంబాజీపేట: స్థానిక మార్కెట్ యార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కంతంశెట్టి వెంకట స్వామినాయుడు (54) గుండెపోటుతో శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. నాయుడు అకాల మృతికి మార్కెట్ యార్డు చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, కార్యదర్శి యాళ్ల సత్యభాస్కర్, వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఉద్యోగులు, తోటి సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అర్హులందరికీ పథకాలే సురక్ష లక్ష్యం

- ఎమ్మెల్యే రాపాక
- పలు గ్రామాల్లో ధ్రువపత్రాల పంపిణీ



మడికిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారుల బృందం

సఖినేటిపల్లి: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం మోరిపోడులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. క్యాంపులో ఎంపీడీవో జి.భీమారావు, తహసీల్దార్ వై.రామకుమారి ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగాత్రివేణి, ఎంపీటీసీ బళ్ళ సుభాషిణి, డీటీ సీహెచ్ భాస్కర్, ఏవో పీవీ నరసింహరావు, నాయకులు పాల్గొన్నారు.

మడికిలో..

ఆలమూరు: అర్హులందరికీ సత్వరమే ధ్రువపత్రాలు మంజూరు చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని మండల ఇన్‌చార్జిలు తమ్మన శ్రీనివాసు, నామాల శ్రీనివాసు అన్నారు. మండలంలోని మడికి-3, మోదుకూరు గ్రామ సచివాలయాల పరిధిలో తహసీల్దార్ ఐపి శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు యు.లక్ష్మీ మౌనిక, పెంటపాటి శ్యామల అధ్యక్షత వహించారు. జగనన్న సురక్షలో భాగంగా 11 పథకాలకు సంబంధించి మడికి-3 గ్రామ సచివాలయాల పరిధిలో 782 మందికి, మోదుకూరు గ్రామ సచివాలయ పరిధిలో 654 మందికి ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అక్కడికక్కడే అందజేశారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, నల్లి రాజు, పెంటపాటి వెంకట్రావు, ఉండ్రాసపు సుందరం విజయం, పంచాయతీ కార్యదర్శులు ఎం.మోక్షాంజలి, డి.సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

వానపల్లిలో..

కొత్తపేట: మండలంలోని వానపల్లి సచివాలయం-3 పరిధిలో బుధవారం 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ సుంకర రెడ్డినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి 1130 మందికి ఉచితంగా ధ్రువపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు సాకా జానకిరామరాజు,



మోరిపోడులో జగనన్న సురక్షలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాపాక

గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, దుప్పలపూడి మాధవరావు, ఇసుకపట్ల సునీల్, ఇళ్ల శ్రీరాములు, గ్రామ కార్యదర్శి వీవీ రామన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మందపల్లిలో ఎంపీడీఓ ఈ.మహేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ సాధు వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో 868 మందికి ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా దొరబాబు, సర్పంచ్‌లు రెడ్డి చంటి, సాగి బంగార్రాజు, వీడీసీ కన్వీనర్లు కుడుపూడి వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో..

మామిడికుదురు: మండలంలోని పాశర్లపూడిలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి అధ్యక్షతన శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. రెండు సచివాలయాల పరిధిలో 2590 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు సర్పంచ్ ప్రేమజ్యోతి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ అంకాడి వీరాంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్



వానపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న డేవిడ్‌రాజు, గంగాధరరావు

యూవీవీ సత్యనారాయణ అందించారు.

ర్యాలిలో..

ఆత్రేయపురం: మండలంలోని ర్యాలిలో జెడ్పీటీసీ బోణం సాయిబాబా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీఓ నాతి బుజ్జి, తహసీల్దార్ డీవీఎస్ అనిల్‌కుమార్‌లు ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈతకోటలో..

రావులపాలెం: మండలంలోని ఈతకోటలో సచివాలయాలు-1, 2 పరిధిల్లో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపుల్లో రెండు సచివాలయాల్లో 800 మందికి వివిధ ధ్రువపత్రాలను అందజేసినట్టు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బలక్ష్మి, తహసీల్దార్ మృత్యుంజయరావు, ఈఓపీఆర్డీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అన్వర్ పాల్గొన్నారు.

ఎస్సీ శ్మశానాలకు స్థలం కేటాయింపు నిర్ణయంపై హర్షణీయం



ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

మామిడికుదురు: ప్రతి గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికలకు ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చేసిన తీర్మానం ముదావహమని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా తీసుకోని విధంగా సీఎం జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అందుబాటులో ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తామని, లేని పక్షంలో ఎకరం స్థలం కొనుగోలు చేసి ఇస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 68 గ్రామాలు ఉన్నాయన్నారు. వాటిలో మెజార్టీ గ్రామాల్లో ఎస్సీ శ్మశాన వాటికలకు స్థలాలు లేవన్నారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం వల్ల సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న శ్మశాన వాటికలకు స్థలం సమస్య పరిష్కారమవుతుందని చిట్టిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.ఐదు లక్షల అందజేత



మోదుకూరు ఉపాధి కూలీ కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: మండలంలోని మోదుకూరులో ఇటీవల ఉపాధి కూలీ పని చేస్తూ మృతి చెందిన నేతల యేసురత్నం కుటుంబానికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చొరవతో వైఎస్సార్ భీమా పథకం కింద రూ.ఐదు లక్షలు మంజూరయ్యాయి. గోపాలపురంలోని తన నివాసంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో శుక్రవారం మృతుడు యేసురత్నం కుటుంబసభ్యులకు అందజేశారు. సర్పంచ్ పెంటపాటి శ్యామల, ఎంపీటీసీ చుండ్రు సునీత, పీఏసీఎస్ అధ్యక్షుడు నల్లి రాజు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా పాలన

మలికిపురం: ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో ఎమ్మెల్యే రాపాక అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు తోడుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల బ్రహ్మాజీ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, ఎంపీటీసీ ఒగ్గు వెంకట సుబ్బారావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, సీసీఎఫ్ సొసైటీ అధ్యక్షుడు నల్లి సత్యం, వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు జాన శంకరరావు, నాయకులు గుండుమేను నారాయణమూర్తి, కె.అశోక్, చింతా రాజబాబు, అడబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

అంబాజీపేట: పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారిని ఆకర్షితులను చేసుకోవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. మొసలపల్లిలో ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ కాండ్రేగుల వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీలు శుక్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని, మధ్యాహ్న భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా గోపాలకృష్ణ గోఖలే, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీ నాగాబత్తుల సత్యనారాయణ, దంతులూరి శ్రీనురాజు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలను పండించాలి

అంబాజీపేట: చిరు ధాన్యాలు పండించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటామని ఏవో సీహెచ్‌డీ విజయ్‌కుమార్ తెలిపారు. అంబాజీపేట ఆర్బీకే కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎంఎం శెట్టి అధ్యక్షతన వ్యవసాయ మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ కందులు, కొర్రలు, రాగులు విత్తనాలు ఏపీ స్టేట్ జీడి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 4 కిలోల చొప్పున 40 కిట్లు వచ్చాయన్నారు. వీటిని వరి చేల గట్లపైన, ఇంటి పెరట్లో నాటుకోవచ్చన్నారు. అవసరమైన రైతులు స్థానిక ఆర్బీకే కేంద్రంలో సంప్రదించాలన్నారు. అనంతరం కందులు, కొర్రలు, రాగులు విత్తనాలను రైతులకు అందించారు.

ఆర్థిక సాయం



మృతి చెందిన వ్యక్తి కుటుంబీకుడికి సాయం అందజేస్తున్న సభ్యులు

రావులపాలెం: ఓ వ్యక్తి మృతి చెందడంతో అతనికి ఎవరూ లేకపోవడంతో అతని దిన కార్యక్రమానికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు రూ.11 వేల ఆర్థిక సాయం అందించారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామశివారు జనిపిరెడ్డివారిపాలేనికి చెందిన పోలిశెట్టి ప్రసాద్ జూలై 1న మృతి చెందాడు. అతనికి సొంత కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. దీంతో ఆ గ్రామానికి చెందిన డ్వాక్రా యానిమేటర్ లక్ష్మి ఈ విషయాన్ని స్థానిక కాశీఅన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులకు తెలిపి సాయం కోరడంతో అతడి మేనమామ రేగి వెంకటేశ్వర్లుకు రూ.11 వేలు ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో శుక్రవారం ఆర్జిత సేవగా స్వామివారి శాంతి కల్యాణం బహుళ ద్వాదశి తిథి నాడు అర్చకులు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాల నడుమ కనుల పండువగా స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, అర్చకులు, వేద పండితులు ఈ కల్యాణం నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో లక్ష్మీనృసింహునికి ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజలు అనంతరం ఎమ్మెల్యేకు ఏసీ వి.సత్యనారాయణ ప్రసాదాన్ని అందజేశారు.

పంటకాలువ పొంగి మునిగిన కాలనీ

రాజోలు: రాజోలు-శివకోటి పంటకాలువ పొంగి ప్రవహించడంతో శివకోటిలో కాలనీ ముంపునకు గురైంది. శుక్రవారం కాలువ నీటిమట్టం పెరగడంతో బస్టాండ్ సమీపాన పంటకాలువ గట్టు తెగిపోయింది. దీంతో వృథాగా పోతున్న సాగునీరు స్థానిక కాలనీలోకి చేరుతోంది. ముంపునీరు దిగకపోవడంతో ఈ ప్రాంతమంతా చిత్తడిగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. బలహీనంగా ఉన్న పంటకాలువ గట్టును బలోపేతం చేయాలని కోరుతున్నారు.

హాస్టళ్లలో దోమల నిర్మూలనకు చర్యలు

మామిడికుదురు: మామిడికుదురు బాలుర, బాలికల వసతి గృహాల్లో దోమల నిర్మూలనకు మలాథియాన్ మందును స్ప్రే చేయించారు. డ్రై డే, ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ గొస్ మొహిద్దీన్, పంచాయతీ కార్యదర్శి పీవీఎస్‌వీ ప్రసాద్, ఎంపీహెచ్ఈఓ త్రినాథ్, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు కె.దుర్గాదేవి, ఎం.జయకుమారి, ఎంఎల్‌హెచ్‌పీ ఓ.రోషిణి, ఆశ కార్యకర్తలు బి.మాధురి, వి.ప్రభావతి, రిటైర్డ్ ఎంఈఓ జొన్నలగడ్డ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో మేలు

అంబాజీపేట: ప్రస్తుత తరుణంలో ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పైరులకు ఎంతో మేలు కలిగి నాణ్యమైన దిగుబడులు లభిస్తాయని జిల్లా ప్రకృతి వ్యవసాయ మేనేజర్ జె.ఎలియాజర్ చెప్పారు. వక్కలంకలో ప్రకృతి వ్యవసాయ పీఆర్పీ జనుపల్లి నాగవేణి అధ్యక్షతన శుక్రవారం ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం సత్యనారాయణ, ఏఓ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఎ రాధిక, హేమలత, జి.పల్లయ్య, కె.మల్లేశ్వరి, ఎం.దుర్గాభవాని, ఎం.సరిత, కె.అరుణ, ఎం.సత్యవాణి, డీపీఎన్ మణి పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్య చర్యలు

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పేందుకు వీలుగా ప్రతి శుక్రవారాన్ని పొడివారం (డ్రై డే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్ కోరారు. వివిధ గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది డ్రైడేను వివరిస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. సీహెచ్ఓ పి.రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవీవీ రాజా, సూపర్‌వైజర్లు పీవీ రమణారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.ఉమ, సీహెచ్ బేబి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వలంటీర్లకు వందనం

నిత్యావసరాలు అందిస్తూ...



పెదపట్నంలో కూరగాయలు అందజేస్తున్న వలంటీర్ కత్తిమండ అరుణకుమారి

గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు పెదపట్నం గ్రామం మొత్తం వరద నీటిలో చిక్కుకుంది. స్థానికులు బయటకు వెళ్లి నిత్యావసరాలు కొనుక్కునే పరిస్థితి కూడా లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉచితంగా నిత్యావసరాలు, కూరగాయలు అందించింది. వాటిని ఏటిగట్టు నుంచి కొంత మంది వాలంటీర్లు పడవలో తీసుకు వచ్చి గ్రామంలో ఉన్న వాలంటీర్లకు చేరవేశారు. వలంటీర్ కత్తిమండ అరుణకుమారి వాటిని తన పరిధిలో ఉన్న 50 కుటుంబాలకు అందించింది.

– మామిడికుదురు

వలంటీర్ వల్లే పథకాలు అందుతున్నాయి



నా పేరు మట్టపర్తి అనంతలక్ష్మి. మాది మగటపల్లి. నాకు వైఎస్సార్ పెన్షన్ కానుక, చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఈ పథకాలకు ఏ విధంగా దరఖాస్తు చేయాల్లో కూడా నాకు తెలియదు. మా వలంటీర్ గుబ్బల మణికంఠ పథకాలకు కావల్సిన సర్టిఫికెట్లు అన్నీ చేయించారు. పథకాలకు దరఖాస్తు చేశారు. నేను ఈ రోజు మూడు సంక్షేమ పథకాలు అందుకుంటున్నాను అంటే దానికి కారణం నిస్సందేహంగా మా వలంటీరే.

మట్టపర్తి అనంతలక్ష్మి, మగటపల్లి.

అమలాపురం వెళ్లి పింఛన్ అందించి..



అమలాపురం కిమ్స్ హాస్పిటల్‌లో పింఛన్ అందిస్తున్న వలంటీర్ రాజ్‌కుమార్

బి.దొడ్డవరం గ్రామానికి చెందిన వికలాంగుడు దీపాటి నాగేశ్వరరావు పక్షవాతం బారిన పడ్డాడు. అతడికి వైద్య సేవలందించేందుకు అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి హుటాహుటిన తీసుకువెళ్లారు. అతని ఆర్థిక పరిస్థితి చూసి చలించిన అదే గ్రామానికి చెందిన వలంటీర్ ఆకుమర్తి రాజ్‌కుమార్ తన సొంత ఖర్చులతో అమలాపురం వెళ్లి నాగేశ్వరరావుకు పింఛన్ అందించాడు. వలంటీర్‌ను నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఎంతగానో అభినందించారు.

– మామిడికుదురు

పింఛన్ మంజూరు చేయించారు



నా పేరు తాడికొండ వెంకటసత్యవతి. నాది అప్పనపల్లి గ్రామం. పెళ్లైన ఏడాదిలోపే నా భర్త చనిపోయాడు. దీంతో స్వగ్రామం అప్పనపల్లి వచ్చేసి ఇక్కడే ఉంటున్నాను. వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదు. మా వలంటీర్ నీతిపూడి నాగరాజు ఎన్నో ఇబ్బందులు పడి సర్టిఫికెట్లు చేయించి పింఛన్ కోసం దరఖాస్తు చేశాడు. రెండేళ్ల నుంచి నాకు వితంతు పింఛన్ వస్తోంది. దానికి మా వలంటీర్ నాగరాజే కారణం.

– తాడికొండ వెంకటసత్యవతి, అప్పనపల్లి

శాకంబరిగా అమ్మవార్లు



అంబాజీపేటలో శాకంబరిగా కన్యకాపరమేశ్వరి



శాకంబరిగా పలివెల తాళ్లమ్మ

అంబాజీపేట: ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని అంబాజీపేట వీరభద్ర థియేటర్ వద్ద ఉన్న శ్రీ కనక దుర్గమ్మ, స్థానిక బస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానికులు, భక్తులు సమకూర్చిన వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని కనువిందుగా అలంకరించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

పలివెలలో తాళ్లమ్మ..

కొత్తపేట: మండలంలోని పలివెలలో వేంచేసిన తాళ్లమ్మ అమ్మవారు శుక్రవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాసం అందునా శుక్రవారం పురస్కరించుకుని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మారుమొగల నాగబాబు, ప్రధాన కార్యదర్శి గంగ్రోతు మను, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాద్, కార్యదర్శి మల్లవరపు శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, డ్రైఫ్రూట్స్‌తో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సలహాదారులు తులా పెద్దకాపు, మల్లవరపు అర్చునరావు, యర్రంశెట్టి రాజు, మల్లవరపు ప్రకాష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం గ్రామ దేవత తాళ్లమ్మ తల్లి అమ్మవారు కూడా శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మిద్దే సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అర్చకులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో విశేషంగా అలంకరించారు.

నిర్వహణకు నిధులు కేటాయించండి



కొత్తపేటలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏఏబీ చైర్మన్ శ్రీనివాస్, ఏఓ పద్మలత

కొత్తపేట: ఇరిగేషన్ చానల్స్ నిర్వహణకు నిధులు కేటాయించాలని మండల వ్యవసాయ సలహా మండలి (ఏఏబీ) సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల ఏఏబీ సమావేశం చైర్మన్ పెదపూడి త్రిమూర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ, అనుబంధ శాఖల అంశాలు, ఖరీఫ్ సాగుపై సమీక్షించారు. ఓల్డ్ వాడపాలెం చానల్‌లో రూ.4 లక్షలతో పూడిక తీయించామని శ్రీనివాస్ తెలిపారు. అయితే చానల్ నిర్వహణకు నిధులు లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. వాడపాలెం లాకు వద్ద 7.5 అడుగుల నీటి మట్టం వద్ద సాగు నీటి సరఫరా చేస్తామని ఇరిగేషన్ ఏఈ నవీన్‌కుమార్ తెలిపారు. మండల ఏవో పద్మలత, ఉద్యాన అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని మండలి చైర్మన్ కాకిలేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ కాలువల్లో గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య, ఏఓ వై.శోభ, ఎంపీటీసీ పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖ అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లి శివకుమార్ సూచించారు. మలికిపురం ఎంపీడీఓ కార్యాయలంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా సలహా మండలి సభ్యుడు గుబ్బల రమేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ రాకేష్, మండల వ్యవసాయ సలహా మండల సభ్యులు చింతా రాజేంద్రప్రసాద్, సాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యలపై సదస్సు

మలికిపురం: స్థానిక పూలే-అంబేడ్కర్ భవనంలో నియోజకవర్గ పరిరక్షణ చైతన్య సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తాగు, సాగునీటి సమస్యలపై అవగాహన సదస్సు జరిగింది. దీనికి చైతన్య సమితి అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం బాలరాజు, భూసి జాన్‌మోసే అధ్యక్షత వహించారు. డెల్టా ప్రాంతాల్లో ఆక్వాకల్చర్ అక్రమాలతో సాగునీరు ఉప్పుగా మారుతోందని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడిద రాజేష్ అన్నారు. ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, జనసేన నాయకుడు బొంతు రాజేశ్వరరావు, మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించే బాధ్యత మీదే

అంబాజీపేట: రాబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత బీసీ సోదరులంతా తీసుకోవాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్, కో కన్వీనర్ నామన రాంబాబు అన్నారు. పుల్లేటికుర్రులో టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి సమావేశం కన్వీనర్ దాసరి వీవీ సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.